# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 212, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 15 - అక్టోబర్ - 2024


## 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైన 'బోయింగ్'




నెల రోజులుగా సమ్మె చేస్తున్న 33 వేల మంది ఉద్యోగులు

నిలిచిపోయిన విమానాల తయారీ

మూడో త్రైమాసికంలో 5 బిలియన్ డాలర్ల నష్టాన్ని మూటగట్టుకున్న సంస్థ

ఉద్యోగుల తొలగింపు ద్వారా నష్టాన్ని భర్తీ చేసే యోచన

ఢిల్లీ : విమాన తయారీ దిగ్గజ సంస్థ బోయింగ్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. తమ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మంది అంటే 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు రెడీ అయింది. ఈ మేరకు సంస్థ సీఈవో కెల్లీ ఓర్ట్‌బెర్గ్

## గుజరాత్ లో రూ.5వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత




రెండు వేర్వేరు ప్రాంతాల్లో 700కిలోలకు పైగా కొకెయిన్ పట్టుకున్నారు

518 కిలోల కొకెయిన్‌ను పట్టుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు

గుజరాత్ పోలీసులతో కలిసి ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా సంస్థపై దాడులు చేసి భారీ డ్రగ్స్‌ను స్వాధీనం

## మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం.. ముంబైకి వెళ్లే ఆ వాహనాలకు నో టోల్




- టోల్ మినహాయింపు నేటి అర్ధరాత్రి నుంచే అమల్లోకి రానున్నట్లు తెలిపారు
- ఐదు టోల్ బూత్‌ల వద్ద లైట్ మోటార్ వాహనాలకు టోల్ ఫీజు రద్దు చేసింది
- మహారాష్ట్ర ప్రభుత్వం టోల్ ట్యాక్స్ రికవరీని మరో మూడేళ్లపాటు అంటే 2027 వరకూ పొడిగించింది

ఢిల్లీ : మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబై కి వెళ్లే మార్గంలోని

# పవన్ కు అండగా మోడీ



పవన్ అభ్యర్థనకు కేంద్రం సహకరించి ఏపీకి ఎక్కువ ఉపాధి పని దినాలు కేటాయించింది

ఇక మలి విడత నిధులు కూడా తొందరగానే రానున్నా

మరో వైపు చూస్తే టీడీపీ కూటమికి కూడా ఇది మేలు చేసే నిర్ణయమే...

కేంద్రం నిధులు విడుదల చేయడంతో మరింత అభివృద్ధి జరుగుతుంది

గ్రామ సీమలలో అభివృద్ధి జరిగితే కూటమికే ప్లస్ పాయింట్ అవుతుంది

ఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జనసేనాని ఏపీలోని టీడీపీ కూటమి ప్రభుత్వం లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ కి అండగా నిలుస్తోంది అనడానికి ఇదొక తాజా ఉదాహరణ. పవన్ చేతిలో ఉన్న పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలలో నిధుల కొరత లేకుండా కేంద్రం చూసుకుంటోంది. గతంలో పవన్ ఈ శాఖలను మంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే ఆర్థిక సాయం కేంద్రం చేసింది.

## మెసేజ్ ల ద్వారా ప్రజలను అలర్ట్ చేయండి: చంద్రబాబు




ఏపీలో పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు

మంత్రులు, జిల్లా కలెక్టర్లతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

కాలువలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచన

అమరావతి : ఏపీలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గురువారం వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో వర్షాలపై మంత్రులు, మిగతా..2లో

## గత ప్రభుత్వం గుడిని మింగిస్తే.. ఈ ప్రభుత్వం లింగాన్ని మింగేస్తుంది..




- ఎక్కడికక్కడే అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్లుగా ఏర్పడి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిసింది
- గుడిని మింగేస్తే ఇప్పుడు మీరు లింగాన్ని మింగేస్తున్నారని ఏపీ ప్రభుత్వంపై షర్మిల మండిపడ్డారు
- ప్రైవేటు పేరుతో తక్కువ ధర అని చెప్పి, మద్యం ఏరులై పారించి, వేల కోట్లు దోపిడీకి కూటమి సర్కార్ తెరలేపింది

# కేసీఆర్ కార్యాచరణ... జనంలోకి వచ్చేది ఎప్పుడు..?

- పార్టీని బలోపేతం చేయడంపైనా కేసీఆర్ ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం
- బలమైన కార్యాచరణతోనే ప్రజల్లోకి వచ్చేందుకు కేసీఆర్ సిద్ధం
- ఫాంహౌజ్‌ను వేదికగా చేసుకునే తన భవిష్యత్ కార్యాచరణ జరుగుతున్నట్లుగా టాక్ నడుస్తోంది
- కేసీఆర్ నుంచి మాత్రం ఒక్క స్టేట్‌మెంట్ కూడా రాలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై కేటీఆర్, హరీశ్ మాత్రమే పోరాడుతున్నారు

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాంహౌజ్‌ను వీడి ప్రజల్లోకి రాబోతున్నారా..? ఇందుకు పెద్ద కార్యాచరణ సిద్ధమైందా..? ఇప్పటికే నాయకత్వంతో పూర్తిస్థాయి చర్చలు కూడా పూర్తయ్యాయా..? మరికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన పోరుబాట పట్టబోతున్నారా..? ప్రభుత్వాన్ని ప్రశ్నలతో సతమతం చేసేందుకు కత్తులు నూరుతున్నారా..? అంటే ప్రస్తుతం బీఆర్ఎస్ నేతల నుంచి అవుననే సమాధానాలే

మరోవైపు.. హైదరాబాద్ నగరంలో హైడ్రా సృష్టించిన బీభత్సం అంతాఇంతా కాదు. అక్రమ కట్టడాలను ఇప్పటికే వందలాది సంఖ్యలో నేలమట్టం చేసింది. ఇక మూసీ సుందరీకరణ పేరుతోనూ అక్కడి ప్రజలను ఇళ్ల నుంచి ఖాళీ చేయించారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయాలు చూపించింది.



## కొండా సురేఖపై కేటీఆర్ పిటిషన్.. తదుపరి విచారణ 18కి వాయిదా




- తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది
- వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ఇచ్చారు
- పత్రికల్లో వచ్చిన క్లిపింగ్‌లను, ఫోటోలను పిటిషన్‌కు జోడించి దాఖలు చేశారు

హైదరాబాద్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన మిగతా..2లో

## ఏపీలో కొనసాగుతున్న లిక్కర్ దుకాణాల లక్కీడ్రా.. దరఖాస్తుదారుల ఆందోళన




- రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు
- ఈ ఉదయం నుంచి కొనసాగుతున్న డ్రా
- శ్రీకాకుళం జిల్లాలో 9 నంబర్‌కు బదులుగా 6 ప్రకటన
- అధికారులతో దరఖాస్తుదారుల వాగ్వివాదం
- తప్పును సరిదిద్దిన అధికారులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మద్యం దుకాణాల జారీకి జరుగుతున్న లక్కీ డ్రా గందరగోళంగా మారింది.

## చంద్రబాబు నాకు స్ఫూర్తి.. ఆయన అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసిన వాళ్లమవుతాం: పవన్ కళ్యాణ్

**చంద్రబాబు అనుభవం ఏపీకి బలమన్న పవన్ కళ్యాణ్**



అధికారులు పారదర్శకంగా పని చేయాలని హెచ్చరిక

చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి మంచి రోజులు వచ్చాయని వ్యాఖ్య

పల్లెల్లో వెలుగులు నిండాలన్న డిప్యూటీ సీఎం

రోడ్ల పనులు సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా ప్రణాళికలు రచించామన్న పవన్

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అపారమైన అనుభవం ఆంధ్రప్రదేశ్ కు ఎంతో బలమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మిగతా..2లో

## అక్టోబరు 16న నాసిక్‌లో వామపక్ష పార్టీల సమావేశం




వామపక్షాలు, ప్రగతిశీల పార్టీల బృందం మహా వికాస్ అఘాడి నాయకత్వాన్ని కోరింది

ఈ మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది హాజరుకానున్నారు

## క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలి సహా నలుగురు ఐఏఎస్‌లు.. తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్..




- ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది
- దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది

హైదరాబాద్ : తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా..2లో

# మెసేజ్ ల ద్వారా ప్రజలను అలర్ట్ చేయండి: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కాలువలు, చెరువులు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువు కట్టలు, కాలువల కట్టలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. కాలువలు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలని తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. వర్షాలపై ప్రజల మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపుతూ అలర్ట్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని... ప్రజల నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించాలని అన్నారు. మరోవైపు... ఉమ్మడి అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ఆ జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని అన్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం.. ముంబైకి వెళ్లే ఆ వాహనాలకు నో టోల్

మొదటి పేజి తరువాయి

ఐదు టోల్ బూత్‌ల వద్ద లైట్ మోటార్ వాహనాలకు టోల్ ఫీజు రద్దు చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సోమవారం ప్రకటించారు. మహారాష్ట్ర మంత్రి వర్గం నేడు సమావేశం అయ్యింది. ఈ సమావేశంలోనే సీఎం షిండే ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. టోల్ మినహాయింపు నేటి అర్ధరాత్రి నుంచే అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఇక ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఈ నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. ముంబైలోకి ప్రవేశించే తేలికపాటి వాహనాలకు మొత్తం ఐదు టోల్ గేట్ల వద్ద ఫీజును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దహిసర్, ములుంద్, ఐరోలి, తిన్హంత్, వాషి.. ఈ ఐదు టోల్ బూత్‌ల వద్ద లైట్ మోటార్ వాహనదారులు టోల్ కట్టాల్సిన అవసరం లేదు. టోల్ కట్టకుండానే వీటి గుండా ముంబైలోకి ప్రవేశించొచ్చు. ప్రస్తుతం ఇక్కడ టోల్ ఫీజుగా రూ.45 వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మహారాష్ట్రలోని ఇతర నగరాలు, ప్రాంతాల నుంచి ముంబైకి వెళ్లే ప్రజలకు ఇది ప్రయోజనకరంగా ఉండనుంది. తేలికపాటి మోటారు వాహనాలు అంటే కార్లు, ఎస్‌యూవీ వాహనాలు. బస్సులు, లారీలు, పెద్ద పెద్ద ట్రక్కులకు ఈ నిర్ణయం వర్తించదు. రోజూ 6 లక్షలకు పైగా వాహనాలు ముంబైకి రాకపోకలు సాగిస్తుండగా.. అందులో 80 శాతం తేలికపాటి మోటారు వాహనాలే. కాగా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వర్యంలో మహారాష్ట్ర స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్.. ముంబైలో 55 ఫ్లైఓవర్‌లను నిర్మించింది. ఈ ఫ్లైఓవర్లకు అయిన ఖర్చును రికవరీ చేసేందుకు మొదటగా నగర ప్రవేశాల వద్ద టోల్ బూత్‌లను ఏర్పాటు చేశారు. వంతెనల నిర్మాణం తుది దశకు చేరుకోగానే టోల్ బూత్‌ల నిర్మాణానికి 1999లో టెండర్లు వేశారు. 2002లో మొత్తం ఐదు టోల్ బూత్‌లను ప్రారంభించారు. అప్పటి నుంచి ముంబైలోకి ప్రవేశించే వాహనాలకు ఈ ఐదు టోల్ బూత్‌ల ద్వారా ఫీజు వసూలు చేస్తున్నారు. అయితే, ఈ నిర్వహణ డబ్బు మొత్తం 10 ఏళ్ల క్రితమే రికవరీ అయ్యింది. అయితే ప్రభుత్వం మాత్రం టోల్ వసూలు చేస్తూనే ఉంది. గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం టోల్ ట్యాక్స్ రికవరీని మరో మూడేళ్లపాటు అంటే 2027 వరకూ పొడిగించింది. దీని ద్వారా మహా ప్రభుత్వం రూ.11 వేల కోట్లు ఆశించింది. అయితే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన, శివసేనకు చెందిన కొందరు నాయకులు అన్ని ముంబై బూత్‌లలో టోల్ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శివసేన నేత, మాజీ మంత్రి ఆదిత్య థాక్రే కూడా ముంబైలోని అన్ని ఎంట్రీ పాయింట్ల వద్ద టోల్ మినహాయింపునకు డిమాండ్ చేశారు.

# గుజరాత్ లో రూ.5వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

న్యూఢిల్లీ : గుజరాత్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఢిల్లీ పోలీసులు ఇటీవల దేశ రాజధానిలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో 700కిలోలకు పైగా కొకెయిన్ పట్టుకున్నారు. విచారణలో గుజరాత్‌లోని అంకలేశ్వర్ జిల్లాలో ఉన్న ఆవ్‌కార్ డ్రగ్స్ సంస్థ పేరును నిందితులు చెప్పినట్లు సమాచారం. దీంతో గుజరాత్ పోలీసులతో కలిసి ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా సంస్థపై దాడులు చేసి భారీ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. 518 కిలోల కొకెయిన్‌ను పట్టుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఐదుగురు నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. కాగా, పట్టుబడిన డ్రగ్స్ విలువ మార్కెట్ లో రూ.5వేల కోట్లు ఉంటుందని అంచనా వేశారు. తాజాగా పట్టుబడిన దానితోపాటు ఇటీవల కాలంలో 1,289 కిలోగ్రాముల కొకైన్, 40 కిలోగ్రాముల హైడ్రోపోనిక్ గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. దీని మొత్తం విలువ దాదాపు రూ.13,000 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

## 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైన 'బోయింగ్'

మొదటి పేజి తరువాయి

ఈమెయిల్ ద్వారా ఉద్యోగులకు తెలియజేశారు. కంపెనీ తీవ్రమైన ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సియాటెల్ ప్రాంతంలో ఆ సంస్థకు చెందిన 33 వేల మంది కార్మి కులు నెల రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో పలు విమానాల ఉత్పత్తి నిలిచిపోయింది. సమ్మె కారణంగా 2025లో డెలివరీ చేయాల్సిన 777 ఎక్స్ విమానాలను ఆ తర్వాతి ఏడాదికి అంటే 2026కు వాయిదా వేసింది. ఇప్పటికే ఉన్న ఆర్డర్లు పూర్తయిన తర్వాత 2027 నుంచి 767 ఫ్రైటర్ విమానాల ఉత్పత్తిని కూడా నిలిపివేయాలని కంపెనీ యోచిస్తోంది. ఇక ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లు 1.7 శాతం పతనమయ్యాయి. కార్మికుల సమ్మె కారణంగా మూడో త్రైమాసికంలో సంస్థ 5 బిలియన్ డాలర్ల నష్టాన్ని మూటగట్టుకుంది. ఈ నష్టాలను పూడ్చుకునేందుకు ఇప్పుడు 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైంది.

## అక్టోబరు 16న నాసిక్‌లో వామపక్ష పార్టీల సమావేశం

ముంబయి: మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు సీట్ల పంపకానికి, ప్రజానుకూల విధానాలకు అంగీకరించాలని వామపక్షాలు, ప్రగతిశీల పార్టీల బృందం మహా వికాస్ అఘాడి నాయకత్వాన్ని కోరింది. వామపక్ష, ప్రగతిశీల పార్టీల బృందం ఆదివారం తమ ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించింది , అక్టోబర్ 16 న నాసిక్‌లో గ్రాండ్ స్టేట్ లెవల్ కన్వెన్షన్‌ను నిర్వ హించనుంది. ఈ మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది హాజరుకానున్నారు. వచ్చే విధానసభ ఎన్నికల్లో బిజెపి-ఎన్డీయేలను చిత్తుగా ఓడించాల్సిన అవసరాన్ని నాసిక్ సమావేశం పునరు ద్ఘాటిస్తుంది. మహా వికాస్ అఘాడి తప్పనిసరిగా ప్రత్యా మ్నాయ ప్రజానుకూల విధానాలను ప్రకటిం చాలని, అన్ని అభ్యుదయ పార్టీలతో సీట్ల సర్దుబాట్లకు కూడా సమ్మిళిత విధానాన్ని అనుసరించాలని గ్రూప్ డిమాండ్ చేసింది. రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు హర్యానాలా జరగకుండా సమగ్రమైన చర్యలు తీసుకోవాలని మహా వికాస్ అఘాడిని వామపక్షాలు, ప్రగతిశీల పార్టీల బృందం కోరింది. ప్రగతిశీల పార్టీలు మహా వికాస్ అఘాడితో చర్చలు జరపడానికి ఈ క్రింది నలుగురు నాయకులకు అధికారం ఇచ్చాయి. వారు %-% జయంత్ పాటిల్, మాజీ %మీాజ , అబూ అసిమ్ అజ్మీ, , డాక్టర్ అశోక్ ధావలే , డాక్టర్ భాలచంద్ర కాంగో

# క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలి సహా నలుగురు ఐఏఎస్‌లు.. తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్...

మొదటి పేజి తరువాయి




తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆ శ్రయించారు.

# పవన్ కు అండగా మోడీ

మొదటి పేజి తరువాయి



ఇపుడు చూస్తే మరోసారి భారీగా నిధులను విడుదల చేయడం ద్వారా పవన్ కి అండగా ఉంటామని పించుకుంది. పదిహేనవ ఆర్థిక సంఘం కింద తొలి విడతగా ఏపీలోని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కోసం 983 కోట్ల రూపాయల నిధులను కేంద్రం విడుదల చేసింది. ఈ నిధులతో తొమ్మిది జిల్లా పరిషత్తులలో అలాగే 600 పైగా మండలాలలో 13 వేల పై చిలుకు ఉన్న గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ఉంటుంది. గ్రామాలలో మండలాలలో కచ్చా రోడ్లతో పాటు రహదారులు నిర్మించడం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ఈ నిధులను సద్వినియోగం చేసుకోవచ్చు. నిజానికి చూస్తే గత అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం పంచాయతీరాజ్ శాఖకు నిధులు విడుదల చేసినా వాటిని వేరే కార్యక్రమాలకు డైవర్ట్ చేశారు అన్న విమర్శలు వినిపించాయి. గ్రామ సర్పంచులు అయితే తమకు రూపాయి కూడా అందలేదని కనీసం వీధి దీపాలను కూడా వెలిగించలేని దుస్థితిలో ఉన్నామని బావురుమన్నారు. వైసీపీ సర్పంచులు కూడా అలాగే ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ ఈ శాఖలను ప్రత్యేక దృష్టితో తీసుకోవడం ఆయన గ్రామ సీమల మీదనే ఫోకస్ పెట్టడంతో పాటు జాతీయ ఉపాధ్ హామీ పథకం కింద ఎక్కువ పని దినాలు వచ్చేట్లుగా చూడడం జరిగింది. ఈ విషయంలోనూ పవన్ అభ్యర్ధనకు కేంద్రం సహకరించి ఏపీకి ఎక్కువ ఉపాధి పని దినాలు కేటాయించింది. దాంతో గతంలో ఏపీ మొత్తంగా ఒకేసారి 13 వేల పై చిలుకు గ్రామ సభలను నిర్వహించి వరల్డ్ రికార్డుని కూడా పంచాయతీ రాజ్ శాఖ సాధించింది. ఇపుడు చూస్తే ఆ ఉపాధి పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నెల 14 నుంచి పల్లె పండుగ పేరుగో మరో భారీ ప్రోగ్రాం కి పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాల్లో ఉండగా కేంద్రం నిధులు విడుదల చేయడంతో మరింత అభివృద్ధి జరుగుతుందని అంటున్నారు. ఇక ఈ శాఖలను చూస్తున్న పవన్ కి కూడా కీర్తి పెరుగుతుందని పల్లె సీమల్లో రాజకీయం కూడా జనసేనకు అనుకూలం అవుతుందని అంటున్నారు అలా జరగాలనే పవన్ అండగా ఉండేందుకే సరైన సమయంలో కేంద్రం నిధులు విడుదల చేసిందని చెబుతున్నారు. ఇక మలి విడత నిధులు కూడా తొందరగానే రానున్నాయని చెబుతున్నారు. మరో వైపు చూస్తే టీడీపీ కూటమికి కూడా ఇది మేలు చేసే నిర్ణయమే అని అంటున్నారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే చంద్రబాబు కూడా వాటిని చూపించి తమ ప్రభుత్వం ఘనత అని చెప్పుకుంటారని అంటున్నారు. అలా గ్రామ సీమలలో అభివృద్ధి జరిగితే కూటమికే ప్లస్ పాయింట్ అవుతుందని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కేంద్రం ఏ ఉద్దేశ్యంతో నిధులు విడుదల చేసినా టోటల్ గా కూటమికి పల్లెలలో మరింత ఆదరణ పెరిగేలా చేస్తుందని అంటున్నారు దాంతో కూటమి నేతలు ఖుషీగా ఉన్నారు.

# కేసీఆర్ కార్యాచరణ... జనంలోకి వచ్చేది ఎప్పుడు అంటే..?

మొదటి పేజి తరువాయి



వినిపిస్తున్నాయి. గత పదేళ్లు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధి కారాన్ని కో ల్పోవాల్సి వచ్చింది. దాంతో గత డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఆ తరువాత పార్లమెంట్ ఎన్నికల వచ్చాయి. అడపాదడపా కేసీఆర్ ప్రచారం పాల్గొన్నారు. బహిరంగ సభల్లో పాల్గొని అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. అయితే.. ఆ ఎన్నికల్లో పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. దాంతో అప్పటి నుంచి కేసీఆర్ ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యారు. గత కొన్ని నెలలుగా కేసీఆర్ ఫాంహౌజ్‌ను వీడి బయటకు రాలేదు. దీంతో అధికార పక్షం కూడా కేసీఆర్ వైఖరిని చాలాసార్లు తప్పుబట్టింది. ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యారంటూ పలురకాల విమర్శలు చేసింది. ప్రధాప ప్రతిపక్షం పాత్ర ఇస్తే కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. అటు బీజేపీ నేతలు కూడా కేసీఆర్ వైఖరిని తప్పుబట్టారు. అయితే.. ఫాంహౌజ్‌ను వేదికగా చేసుకునే తన భవిష్యత్ కార్యాచరణ జరుగు తున్నట్లుగా టాక్ నడుస్తోంది. అక్కడే ఉండి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజల ఇబ్బందులను ఆయన తెలుసుకుంటున్నారని సమాచారం. అందుకే.. బలమైన కార్యాచరణతోనే ప్రజల్లోకి వచ్చేందుకు కేసీఆర్ సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై కేటీఆర్, హరీశ్ మాత్రమే పోరాడుతున్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ విమర్శలపైనా ప్రతివిమర్శలు చేస్తూ తగ్గేదేలే అంటూ పార్టీని నడిపిస్తున్నారు. నిత్యం పార్టీ కేడర్‌లో నమ్మకం కోల్పోకుండా.. యాక్టివ్ చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ అందరికీ అందలేదని అపవాదు ఉంది. దాంతో చాలా చోట్ల నిరసనలు పెల్లుబికాయి. కొంత మంది రైతులు ఆత్మహత్యాయత్నం వరకు కూడా వెళ్లారు. కానీ.. కేసీఆర్ నుంచి మాత్రం ఒక్క స్టేట్‌మెంట్ కూడా రాలేదు. మరోవైపు.. హైదరాబాద్ నగరంలో హైడ్రా సృష్టించిన బీభత్సం అంతాఇంతా కాదు. అక్రమ కట్టడాలను ఇప్పటికే వందలాది సంఖ్యలో నేలమట్టం చేసింది. ఇక మూసీ సుందరీకరణ పేరుతోనూ అక్కడి ప్రజలను ఇళ్ల నుంచి ఖాళీ చేయించారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయాలు చూపించింది. అయితే.. కొంద మంది నిర్వాసితులు ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఖాళీ చేసి వెళ్లిపోయారు. కానీ.. కొంత మంది మాత్రం తాము వెళ్లబోమని చెప్పారు. పెద్ద ఎత్తున నిరసనలు కూడా చేపట్టారు. ప్రభుత్వ తీరును నిలదీశారు. ఆ సమయంలోనూ కేసీఆర్ స్పందించలేదు. వారి కోసం ఎలాంటి ప్రకటన కూడా చేయలేదు. అటు భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఆగమైనా కేసీఆర్ క్షేత్రస్థాయి పర్యటనకు రాలేదు. దాంతో ప్రజల్లో ఒకింత ఆయనపై వ్యతిరేకత వచ్చిందని బీఆర్ఎస్ కేడర్ భావించింది. దాంతో వాటన్నింటికీ చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ కొలువుదీరి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కేసీఆర్ జనాల్లోకి వస్తున్నారనే గుసగుసలు ప్రస్తుతం వినిపిస్తున్నాయి. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపేందుకు కేసీఆర్ సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. పూర్తిస్థాయి కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్లేందుకు పార్టీ నేతలకు హింట్ ఇచ్చినట్లుగానూ తెలుస్తోంది. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు ఇలా వివిధ వర్గాల ప్రజల సమస్యలపై పోరాడేందుకు సిద్ధమైనట్లు సమాచారం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ కూడా ప్రభుత్వ వైఫల్యాలతోనే ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. పార్టీని బలోపేతం చేయడంపైనా కేసీఆర్ ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం. అందులో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గాలు, జిల్లా కమిటీలు, అనుబంధ కమిటీలను సైతం త్వరలో వేయబోతున్నట్లు తెలుస్తోంది.

# కొండా సురేఖపై కేటీఆర్ పిటిషన్.. తదుపరి విచారణ 18కి వాయిదా




మొదటి పేజి తరువాయి


పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేరొన్నారు. ఇచ్చిన గడువు ముగిసిన నేపథ్యంలో మంత్రిపై పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. తాను ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తొమ్మిదేండ్లకుపైగా రాష్ట్ర మంత్రిగా పనిచేశానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి ప్రపంచ దేశాలనుంచి పెట్టుబడులు సాధించేందుకు రాష్ట్రం తరపున విదేశాల్లో జరిగిన అనేక సమావేశాలకు హాజరయ్యానని తెలిపారు. రాష్ట్ర పురోగతికి అంకితభావంతో పనిచేసి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సైతం అందుకున్నట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై మంత్రి సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని, ఆమె వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలను, సోషల్ మీడియాలోని కథనాలను, పలు టీవీ ఛానల్లో వచ్చిన వార్తలను పెన్‌డ్రైవ్‌లో నిక్షిప్తంచేసి కోర్టుకు సమర్పించారు. పత్రికల్లో వచ్చిన క్లిపింగ్‌లను, ఫోటోలను పిటిషన్‌కు జోడించి దాఖలు చేశారు. కొండా సురేఖ గతంలో కూడా ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేసి, ఎన్నికల సంఘంతో చీవాట్లు తిన్న విషయాన్ని కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలను రాజకీయపరమైన వ్యాఖ్యలుగా మాత్రమే కాకుండా ప్రణాళికబద్ధంగా చేసిన కుట్రగా చూడాలని కేటీఆర్ తన పిటిషన్‌లోవిజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాల పరిగణలోకి తీసుకొని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కోర్టును కోరారు. బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమా, దాసోజు శ్రవణ్‌లను పిటిషన్ సాక్షులుగా చేర్చిన విషయం విదితమే.

## చంద్రబాబు నాకు స్ఫూర్తి.. ఆయన అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసిన వాళ్లమవుతాం: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు అవసరమని... చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసినవాళ్లమవుతామని చెప్పారు. అందుకే టీడీపీతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని అన్నారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఎన్నో దెబ్బలు తిన్నామని... తట్టుకుని నిలబడ్డామని చెప్పారు. పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని అన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తనకు ఇష్టం ఉండదని ఈ సందర్భంగా పవన్ అన్నారు. ఎంతో పారదర్శకంగా తమ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా పారదర్శకతతో పని చేయాలని సూచించారు. ఏ అధికారి అయినా తప్పు చేస్తే క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలంతా బాగుండాలనేదే తమ ఆకాంక్ష అని డిప్యూటీ సీఎం చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలని, పల్లెల్లో వెలుగులు నిండాలని అన్నారు. ఇవన్నీ జరగాలంటే వైసీపీ ప్రభుత్వం పోవాల్సిన అవసరం ఉందని... ఆ పార్టీని ఓడించేందుకు గట్టిగా కృషి చేశామని చెప్పారు. చంద్రబాబు బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. పరిపాలన వేరు, రాజకీయాలు వేరని చెప్పారు. 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు పవన్ శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నాటికి రోడ్ల పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రచించామని ఆయన చెప్పారు. అందుబాటులో ఉన్న ఉపాధి నిధులతో బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకొస్తున్నారని చెప్పారు. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం పంచాయతీ పనులు కొనసాగుతాయని అన్నారు. రూ. 4,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులు చేస్తున్నామని చెప్పారు.

## ఏపీలో కొనసాగుతున్న లిక్కర్ దుకాణాల లక్కీడ్రా.. దరఖాస్తుదారుల ఆందోళన



ఉదయం నుంచే డ్రాలు తీస్తుండగా నంబర్లలో తప్పులు దరఖాస్తుదారుల ఆందోళనకు కారణమైంది. ఒక నంబర్‌కు బదులు మరో నంబర్ ప్రకటిస్తుండడంతో అధికారులతో దరఖాస్తుదారులు గొడవకు దిగుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న లాటరీ ప్రక్రియలో 9 నంబరుకు బదులు 6 నంబరును ప్రకటించడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విషయం తెలిసిన దరఖాస్తుదారులు ఆందోళనకు దిగారు. దీంతో స్పందించిన అధికారులు అండర్ స్కోర్ విషయంలో పొరపాటు జరిగిందని పేర్కొంటూ ప్రకటనను వెనక్కి తీసుకుని దానిని 9గా ప్రకటించడంతో వివాదం సద్దుమణిగింది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానించగా 89,882 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు ఫీజు ద్వారా ప్రభుత్వానికి రూ.1797.64కోట్ల ఆదాయం వచ్చింది. కాగా, లాటరీలో మద్యం దుకాణాలను దక్కించుకున్న వ్యాపారులకు రేపు (15న) షాపులు అప్పగిస్తారు. 16 నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి వస్తుంది.

# గత ప్రభుత్వం గుడిని మింగిస్తే.. ఈ ప్రభుత్వం లింగాన్ని మింగేస్తుంది..

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ పనుల్లో రాజకీయ జోక్యం వద్దని చెప్పిన చంద్రబాబు.. మద్యం సిండికేట్లను అరికట్టడంలో రాజకీయ చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడే అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్లుగా ఏర్పడి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిసిందని తెలిపారు. కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు దక్కాయంటే మీ పారదర్శకత, నిష్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థం అవుతుందని చంద్రబాబును ఉద్దేశించి షర్మిల అన్నారు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని అన్నారు. సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని.. ప్రాణాలు పోతాయని హెచ్చరికలు చేశారని ఆరోపించారు. కూటమి నేతలకు కాదని పొరపాటున ఎవరికైనా లాటరీ చిక్కితే, లైసెన్స్ ఇస్తారా ? లేక 30 శాతం కమీషన్ ఇస్తారా ? లేకుంటే చస్తారా ? అంటూ బెదిరించారని అన్నారు. మమ్మల్ని కాదని మద్యం ఎలా అమ్ముతారో చూస్తాం అంటూ బహిరంగంగానే సవాళ్లకు పాల్పడ్డారని మండిపడ్డారు. సీఎం గారు! ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరికలు జారీ చేస్తే సరిపోతుందా? చర్యలు ఏవి అని ప్రశ్నించారు. గత వైసీపీ "only cash" అని గుడిని మింగేస్తే ఇప్పుడు మీరు లింగాన్ని మింగేస్తున్నారని ఏపీ ప్రభుత్వంపై షర్మిల మండిపడ్డారు. ప్రైవేటు పేరుతో తక్కువ ధర అని చెప్పి, మద్యం ఏరులై పారించి, వేల కోట్లు దోపిడీకి కూటమి సర్కార్ తెరలేపిందని ఆరోపించారు. అందుకేనేమో మీ పాపాల చిట్టాలు రేపు బయట పడకుండా ఉండటం కోసం, పాత సర్కారు మద్యం స్కాములోని పాపాలపుట్టలు బద్దలుకాకుండా జాగ్రత్త పడుతున్నారని విమర్శించారు.

## టిజిపిఎస్ సి గ్రూప్1 మెయిన్స్ హాల్ టికెట్లు విడుదల

### హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

హైదరాబాద్: తెలంగాణ గ్రూప్1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లు సోమవారం (అక్టోబర్ 14) విడుదలయ్యాయి. ఓ వైపు అభ్యర్థులు మెయిన్స్ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తుంటే, మరోవైపు టిజిపిఎస్సీ వడివడిగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే పరీక్షలకు ఏర్పాట్లు కూడా పూర్తిచేసింది. ఈ క్రమంలో ఇవాళ టిజిపిఎస్సీ హాల్‌టికెట్లను విడుదల చేసింది. అభ్యర్థులు తమ వివరాలను వెబ్ సైట్లో నమోదు చేసి, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరుగనున్నాయి. హైదరాబాద్ పరిధిలోనే ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే కమిషన్ స్పష్టం చేసింది. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్సైట్ tspsc.gov.in నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొత్తం 563 గ్రూప్1 పోస్టుల భర్తీకి టిజిపిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షలు మొత్తం 7 పేపర్లకు ఉంటాయి. తొలిరోజు పరీక్షకు తీసుకెళ్లిన హాల్ టిక్కెట్‌నే మిగిలిన ఆరు పరీక్షలకు తీసుకెళ్లాల్సి ఉంటుందని టిజిపిఎస్సీ స్పష్టం చేసింది. రోజుకో కొత్త హాల్ టిక్కెట్‌తో వెళితే అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అలాగే ప్రతిపరీక్ష రోజు హాల్ టిక్కెట్‌పై ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా సంతకం చేయాలని తెలిపింది. నియామక ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఈ హాల్ టికెట్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించింది.మరోవైపు గ్రూప్1 ప్రిలిమ్స్ కు సంబంధించి దాఖలైన పలు కేసులపై హైకోర్టు తుది తీర్పును మంగళవారం వెల్లడించనుంది. ఆయా కేసుల్లో ఇప్పటికే విచారణను పూర్తిచేసిన హైకోర్టు తీర్పును మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు తీర్పు వెలువరించనుంది. ఈ తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే గ్రూప్1పై హైకోర్టులో 15కుపైగా కేసులు ఉన్నాయి. వీటిలో ఫైనల్ 'కీ'పై వేసిన కేసు అత్యంత కీలకంగా మారింది.

## తెలంగాణ రాష్ట్ర భవన మరియు కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో....

### గోడలు ఎలా కట్టాలి అనే అంశం పై శిక్షణ





రేగొండ, మండలం రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో రేగొండ హై స్కూల్ ఆధ్వర్యంలో ఈ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ట్రైనింగ్ ఆఫీసర్ స్నేహలత మాట్లాడుతూ ఇలా ట్రైనింగ్ ఇస్తూ వారికి స్టైఫండ్ లాగా ప్రతిరోజు 15 రోజులు 300 చొప్పున అకౌంట్లో వేయడం జరుగుతుంది 15 రోజులు పూర్తయిన తర్వాత వారికి భవన నిర్మాణ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది ట్రైనింగ్ ఆఫీసర్లు భీమ్ రెడ్డి అనంతరెడ్డి, మహ్మద్ అలీ మరియు ట్రైనింగ్ వ్యక్తులు 90 మంది పాల్గొన్నారు.

## పత్రికా విలేకరులకు ఉచితంగా ఎర్రచందనం మొక్కల పంపిణీ



రామగుండం, మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులకు ఉచితంగా ఒక్కొక్కరికి రెండు ఎర్రచందనం మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి, ఒక్కో మెక్కకు రూపాయలు ?.4,50,000/- బయ్ బ్యాక్ అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో పత్రికా విలేకరులకు (ప్రెస్ ఎలక్ట్రానిక్ మీడియా) వారికి ఉచితంగా ఎర్రచందనం చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నిస్వార్ధ సేవ చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ నిజాలను నిర్భయంగా, నిజాయితీగా తెలియజేసే గొప్ప పని చేస్తున్న పత్రికా విలేకరులలో అనేక మంది ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో వారి కుటుంబ సభ్యుల ఆర్థిక స్థిరత్వం కోసం ఎర్రచందనం మొక్కలు, బయ్ బ్యాక్ అగ్రిమెంట్ తో ఉచితంగా ఇస్తున్నామని, ఈ సందర్భంగా వారికి రూ.4,50,000/-ఒక్క మొక్కకు అగ్రిమెంట్ కూడా కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ తరపున అందజేయడం జరిగిందని, ఎర్రచందనం మొక్కలు కావలసిన వారు 9985642142 కు ఫోన్ చేసి తీసుకోవచ్చని " అన్నారు. ఈ కార్యక్రమంలో కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ అధిపతి లాటుకూరి క్రాంతికుమార్, మేనేజింగ్ డైరెక్టర్ చెన్నూరి నాగరాజు, లాటుకూరి సుహాంత్ లతో పాటు అధిక సంఖ్యలో పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

## ఆర్జీ -1 ఏరియా ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

## ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ కోయ హర్ష, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని సింగరేణి ఆర్జి 1 ఆధ్వర్యంలో నిర్వహించిన యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యువతకు నైపుణ్య శిక్షణ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని రామగుండంలో ఏర్పాటు చేశామని అన్నారు. రామగుండంలో ఏర్పాటుచేసిన నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, ఎల్అండ్టీ, ఐసిఐసి వంటి ప్రముఖ సంస్థల సహకారంతో యువతకు మార్కెట్



లో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. యువత నైపుణ్యాలు నేర్చుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. వచ్చే రెండు నెలలు అగ్ని వీర్ నోటిఫికేషన్లు కూడా వస్తాయని, ఇందులో పాల్గొనాలి అనుకున్న యువకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.యువత దగ్గర మంచి నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందని, మార్కెట్ లో మనకు మంచి డిమాండ్ ఉంటుందని, నైపుణ్యాలను మనం ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకోవాలని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో 150 మంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతకు ఉపాధి కల్పన పై ప్రత్యేక శ్రద్ధ వహించామని అన్నారు.60 వేల మంది పైగా యువతకు ప్రభుత్వం ఉద్యోగాల నియామక పత్రాలు అందించిందని, లక్షల మందికి పైగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించామని అన్నారు. గతంలోని పేపర్ లీకేజీ సమస్యలను పరిష్కరించి పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మన ప్రాంతంలో చదువుకున్న యువతకు ఉపాధి అందించేందుకు గల అన్ని ప్రయత్నాలు చేస్తామని అన్నారు. గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు కూడా నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉపాధి లేకుండా ఉన్నారని, వీరికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వ తరపున చర్యలు చేపట్టామని అన్నారు. యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ సైతం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జీఎం ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో రామగుండంలో ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.రామగుండం ప్రాంతంలో ఉన్న ఎన్టిపిసి, సింగరేణి, మెడికల్ కాలేజ్, ఆర్.ఎఫ్.సి.ఎల్ లో స్థానికులకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ల . జి.1 జి యం.లలిత్ కుమార్, రామగుండం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం .రమేష్, ఆర్జి 1 సి.ఎం.ఓ.ఏ.ఐ. అధ్యక్షులు బి మల్లేశం, ఎస్.ఈ.డబ్ల్యూ.ఏ అధ్యక్షులు డి అనిత లలిత్ కుమార్, సంబంధిత అధికారులు, కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎండిఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిశారు. జమ్మి పెట్టి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, ఇలాగే కష్టపడుతూ ముందుకు సాగాలని, తాత, తండ్రి పేరు నిలబెట్టాలని, అన్నింటా విజయం సాధించాలని మాదిరి పృథ్వి రాజును హరీష్ రావు దీవించారు.

## కాటా శ్రీనివాస్ గౌడ్'ను కలిసిన కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): దసరా పండుగను పురస్కరించుకొని పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ని సోమవారం రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ ని వరప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించి దసరా శు భాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను కాటా శ్రీనివాస్ గౌడ్'కు వివరించారు. ఈ కార్యక్రమంలో పఠాన్చెరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, స్థానిక నాయకులు చక్రపాణి, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ యువకిశోరం

## నితీష్ కుమార్ రెడ్డి'ని కలిసిన యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి



జిన్నారం, (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ క్రికెట్ యువకిశోరం, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి'ని బొల్లారం మున్సిపల్ యువత నాయకుడు వి. ప్రవీణ్ రెడ్డి నగరంలోని పార్క్ హయత్ హోటల్లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టి20 మ్యాచ్లో బంగ్లాదేశ్ పై విజయం సాధించిన భారత జట్టు'లో ఆల్ రౌండర్'గా నితీష్ కుమార్ రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి క్లీన్ స్వీప్ చేసి, హైదరాబాద్'కు వచ్చిన నేపథ్యంలో ప్రవీణ్ రెడ్డి నితీష్ కుమార్ రెడ్డి ని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో టీమిండియా తరపున మరిన్ని అవకాశాలను పొంది, చక్కని ప్రతిభ కనబరచాలని ప్రవీణ్ రెడ్డి ఆకాంక్షించారు.

## దసరా ఉత్సవాలలో పాల్గొన్న యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలో అంగరంగ వైభవంగా నిర్వహించినటువంటి ధ్వజ పతాక ఆవిష్కరణ, శమి పూజ మరియు మహంకాళి సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి రావణ దహన కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో, పటాన్చెరు గ్రామ పెద్దలు మరియు ఇతర నాయకులతో కలిసి పాల్గొని ప్రతి ఒక్కరితో మమేకమై దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. పటాన్చెరు గ్రామం ఈరోజు పట్టణమైనప్పటికీ గ్రామ పెద్దలు అందరూ ఒక్కటై అభిలంబిస్తున్న పాత పద్ధతిని తమకు స్ఫూర్తిని కలిగిస్తుందని, తాము కూడా అందరితో మమేకమై గ్రామ పద్ధతిని కాపాడుతామని, గ్రామంలో పెద్దల సూచనలతో గ్రామ అభివృద్ధికి పాటుపడతామని పృథ్వీరాజ్ అన్నారు.

## దసరా పండుగను పురస్కరించుకుని పలువురు నాయకులను కలిసిన కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు నారా బోయిన శ్రీనివాస్ ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఈ రోజు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డినిమెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ




ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో పూల మొక్కతో సన్మానించి అలాయ్ బలాయ్ దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యండిఆర్ ఫౌండేషన్ సలహాదారులు పటాన్చెరువు నవ యువ నాయకుడు ముదిరాజ్ ముద్దుబిడ్డ మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ అన్నని మర్యాదపూర్కంక కలిసి



వారు కూడా శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, అద్వకేట్ కే ప్రదీప్ ముదిరాజ్,రిటైర్డ్ ఆర్మీ ఎంపీ విజయ్ కుమార్ ముదిరాజ్,నాయకుడు ఎం సురేష్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నా

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ వరకు ఎన్.సి.డి స్క్రీనింగ్

## పూర్తి చేసేలా కార్యాచరణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.సి.డి స్క్రీనింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఎన్.సి.డి. స్క్రీనింగ్ ప్రక్రియ సమర్థవంతంగా డిసెంబర్ వరకు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ రూపొందించి రెండు రోజులలో అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఆసుపత్రిలో పాలేటివ్ కేర్ సంబంధించి అందిస్తున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకొని వాటిని మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నలదలపూరు అడ్డరోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శు భోదయం న్యూస్):ఈరోజు తెల్లవారుజామున వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన వారు శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన సంభవించింది. కారు బోల్తా పడటంతో



ఇద్దరు అక్కడికక్కడే మృతి. ఐదుగురు గాయాలు పాలయ్యారు..స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఈరోజు ఉదయం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులు మరియు చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

# జమ్ములపాలెం శ్రీ సాయి బాబా మందిరంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు!







టంగుటూరు, మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు, (శుభోదయం న్యూస్): దేవి శరన్నవరాత్రి పూజ మహోత్సవ కాలమున విజయదశమి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సాయిబాబా మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ కోవూరి విష్ణువర్ధనాచార్యులు, కోవూరి జగదీశ్వర చార్యులు వారి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నవదుర్గ అమ్మవారి రూపంలో రాజరాజేశ్వరి అమ్మవారి అలంకరణలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవా చనం, కంకణ ధారణ, అమ్మవారికి విశేషంగా లలితా సహస్రనామంచే కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. తదనంతరం విశేషంగా శ్రీ సాయిబాబా స్వామివారి సమాధి పూజ కార్యక్రమం పిదప భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం సూర్యాస్తమయ సమయమున ధూప్ హారతి ఇవ్వడం జరిగింది. అనంతరం నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పల్లకి సేవ, వివిధ సాంస్కృతిక కళ నృత్య రూపాలతో కోలాట ప్రదర్శన జరిగింది. తదనంతరం రాత్రి 10 గంటలకు శజ్ హారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిబాబా మందిర కమిటీ చైర్మన్ శ్రీమతి రావూరి సుశీల వారి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మరియు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## ఆలకూరపాడు శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు





టంగుటూరు, మండలం రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్): విజయదశమి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఆలకూరపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ బాబా వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించడం జరిగింది. తదనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు బాబా వారి సమాధి పూజ, దీపారాధన, హారతి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం సాయంత్రం పల్లకి సేవ, రాత్రి 10 గంటలకు శజ్ హారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు భక్తి శ్రద్ధలతో, శ్రీ సాయి బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# రాగాయకుంట 26ఎకరాల భూమిని మంచినీటి చెరువుగా మార్చండి! త్రాగునీటి సమస్యను తీర్చండి!!- సిపిఎం డిమాండ్




టంగుటూరు, మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు, (శుభోదయం న్యూస్) : టంగుటూరు పరిసర ప్రాంతాల ప్రజల త్రాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలంటే, గ్రామ శివారులోని రాగాయకుంట పరిధిలోని 26 ఎకరాల భూమిని మంచినీటి చెరువుగా అభివృద్ధి చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం టంగుటూరు గ్రామ శాఖ మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాలేరు, ముసి నదుల నుండి నీటిని లిఫ్ట్ పంపులు ద్వారా చెరువులను నింపినట్లైతే, టంగుటూరుకు పరిసర ప్రాంతాల ప్రజలకు శాశ్విత త్రాగునీటి సమస్య తీరుతుందని, అందుకుగాను గ్రామ శివారు ప్రాంతంలో గల రాగాయకుంటకు సంబంధించిన 26 ఎకరాల భూమిని త్రవ్వి, మంచినీటి చెరువుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆ దిశగా దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ వినోద్, టి రాము, వి మేజస్, కొండయ్య, యానాది, సురేష్, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సిపిఎం స్థానిక గ్రామ శాఖ కార్యదర్శిగా టంగుటూరి వెంకట్రావును కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కోలాహలంగా మారీ టైమ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య అభినందన సభ



టంగుటూరు, మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : ఇటీవల మారీ టైం బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యకు ఆదివారం కొండేపి నియోజవర్గ స్థాయి అభినందన సభ



జరిగింది. కొండపిలోని కామేపల్లి రోడ్ లో గల సీతారామ కళ్యాణ మండపం లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీర ఆంజనేయ స్వామి పాల్గొని ప్రసంగించడం



జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామచర్ల సత్య మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గంలో ని తెలుగుదేశం పార్టీకి చెందిన నియోజవర్గ, వివిధ మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ అభినందన సభాకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అల్పపీడన ప్రభావం అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు




బాపట్ల, టౌన్ రిపోర్టర్ చైతన్య, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా అల్పపీడన ప్రభావ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచించారు తీర ప్రాంత లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలనిఅన్నారుమత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళవద్దని అన్నారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని చెప్పారు బాపట్ల నియోజకవర్గంలో అనేక చోట్ల పిడుగుల ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. భారీ వర్షాలకు ఇబ్బందులు తలెత్తే ప్రాంతాల్లో ప్రజలకు సహాయక చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని నరేంద్ర వర్మ అన్నారు. నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి సురక్షిత ప్రాంతాలు దాటి బయటకు రావద్దని అన్నారు అన్ని విధాల ప్రజలను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి గుదే రాజారావుకి ఘనంగా సన్మానం



బాపట్ల, టౌన్ రిపోర్టర్ - చైతన్య, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా బాపట్ల మండలం మరుపులు వారి పాలెం గ్రామానికి చెందిన గుదేరాజా రావు బహుజన సమాజ్ పార్టీ బాపట్ల నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేస్తూ గత 15 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆలోచన విధానాలతో అన్ని వర్గాల ప్రజలకు తమ వంతు సేవలు చేస్తున్నందుకు హైదరాబాదులోని ఒక స్వచ్ఛంద సంస్థ ఆయనకు దళితరత్న గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందించిన సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధులు అందరూ పెద్దఎత్తున ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఏ ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక బీఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు వి సి కె పార్టీ అధ్యక్షులు సలగల చంటిబాబు బాపట్ల జిల్లా దళిత బహుజన సంఘాల జేఏసీ అధ్యక్షులు తురిమెళ్ళ అమ్మేశ్వరరావు రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజున బాబు ప్రముఖ న్యాయవాది దండమూడి కిషోర్ కుమార్ మరియు గ్రామ పెద్దలు అంబేద్కర్ యూత్ వాళ్లు కలసి డాక్టర్ రాజరావుని అభినందించారు.

## శ్రీలక్ష్మీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన

# ఎస్సై కిషోర్ బాబు, డాక్టర్ ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర(శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో నెల్లూరు రోడ్ నందు శనివారం దసరా పండుగ (విజయదశమి) సందర్భంగా జి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన శ్రీలక్ష్మి ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెస్టారెంట్ యజమాని జి ఎస్ ఆర్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మంచి నాణ్యతా ప్రమాణాలతో రుచికరమైన వంటకాలతో వినియోగదారులను ఆకర్షించి తద్వారా వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్ర మధుసూదనరావు, జనసేన రసూల్ పఠాన్ ,గాడి మహేంద్ర నీరుకట్టు నాయిబ్ రసూల్, ఆవుల నారాయణ, షేక్ అఫ్రిద్, పుప్పాల రామ్మూర్తి, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ రిలీఫ్ కిట్ లను పంపిణి చేసిన

# బొండా ఉమామామహేశ్వరరావు




విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : మొగల్రాజుపురం సిద్దార్థ స్కూల్ నందు విజయవాడ వరద సంక్షోభంపై రోటరీ సంస్థ స్పందించి వరద బాధితులకు 1000 మందికి టవల్స్ 2, బెడ్ షీట్స్ 2, టి షార్టు 1, చీరలు1, లుంగీలు2, నైటీలు 2, స్టీల్ భోజనం ప్లేట్లు 4, స్టీల్ గ్లాసులు 4, సోపులు 4, ఇటువంటి నిత్యవసర సరుకుల కిట్లను సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, మరియు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ గారి చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ సందర్భంగా ముందుగా బొండా ఉమామహేశ్వరావు, గద్దె రామ్మోహన్ ఇటీవలే స్వర్గస్తులైన టాటా గ్రూప్ తో లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపిన రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించడం జరిగినది. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఆంధ్రప్రదేశ్ విజయవాడ నగరం లో విస్తృతంగా వరదలకు కారణమైంది అని. ఆగస్టు 30న ప్రారంభమైన వర్షపాతం సెప్టెంబరు మొదటి వారం వరకు తీవ్రరూపం దాల్చి, రాష్ట్ర వార్షిక వర్షపాతంలో 27 శాతానికి పైగా కేవలం 48 గంటల్లోనే సంభవించింది అని, ఇటువంటి కష్ట సమయం వరదల లో రోటరీ రిలీఫ్ కిట్ని ఒంటరిగా ఉన్న నివాసితులను రక్షించడానికి మరియు వారిని సహాయ శిబిరాల్లో ఉంచడానికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యే లు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఎన్ డి ఆర్ ఎఫ్ మెడికల్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది సహా అత్యవసర సేవలు సమీకరించబడ్డాయి అని. వరద బాధితులకు అనేక స్వచ్ఛంద సేవా సంస్థలతోపాటు రోటరీ ఎమర్జెన్సీ కిట్లను పంపిణీ చేసి దాదాపు అన్ని రోటరీ క్లబ్లు రెండు నియోజకవర్గాలలోని ప్రజలకు ఎంతగానో వారి సహాయాలను అందించారని, నీరు తగ్గుముఖం పట్టి, సంఘాలు పునర్నిర్మించడం ప్రారంభించినప్పుడు, ఈ వినాశకరమైన సంఘటన నుండి కుటుంబాలు కోలుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని ప్రజలందరూ కష్టకాలంలో అండగా నిలిచిన ఇటువంటి సేవా సంస్థలను ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాన్ని మరిచిపోకూడదని రాష్ట్రంలో మునిపెన్నడు చూడనటువంటి నష్టపరిహారాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు నేరుగా ఎకౌంట్లోకి జమ చేసి వారికి చేదోడు వాదోడుగా ఉన్నదని, ఈ సందర్భంగా ఈరోజు ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 1000 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందజేసిన రోటరీ సంస్థ ను అభినందించడం జరిగినది.

## ముగిసిన మద్యంషాపుల లాటరీ,

# విజేతలకు లైసెన్సులు అందజేత



యర్రగొండపాలెం, మండలం రిపోర్టర్ - వెంకట నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండల పరిధిలోని 5 షాపులకు 108 ధరఖాస్తులు వచ్చిన విషయం విధితమే. ఒంగోలు అబెండ్కర్ భవన్ లో జరిగిన 5 మద్యం షాపుల లాటరీ ప్రక్రియ ముగిసింది. 5 షాపులకు లాటరీ ప్రక్రియలో 5 మద్యం షాపులను 5 గురు కైవసం చెసుకోవాడంతో లాటరీ ప్రక్రియ ముగిసినట్టు అధికారులు ప్రకటించారు. ఎల్లుండి నుంచి కొత్త మద్యం తో పాటు కొత్త మద్యం పాలసీ అమల్లోకి రానుందని తెలిపారు.యర్రగొండపాలెం మండలపరిధిలోని 5 షాపులకు 108 ధరఖాస్తులు అందాయి వాటిలో 159 షాపుకు 23 , 160 షాపుకు 24 , 161షాపుకు 22 ,162 షాపుకు 21 , 163 షాపుకు 18 ధరఖాస్తులు అందినట్లు తెలుస్తు0ది. యర్రగొండపాలెం మండల పరిధిలోని



5 షాపులకు నుంచి జిల్లా కలెక్టరు తమీమ్ అన్సారీయ లాటరీ ధ్వారా తీయగా 159 షాపు దొంతా ప్రవీణ్ , 160 షాపు రాయినీ సుబ్బారావుకు 161 షాపు దోర్నాలమండలం చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన దొడ్డశ్రీనివాసులకు అదేవిధంగా 162 షాపు కొల్లా చిన్నసుబ్బారావు కు 163 వ షాపు దొనకొండమండలం మల్లంపేటకు చెందిన వడ్లమూడి చెన్నయ్యకు తగిలినట్లుగా తెలుస్తుంది ..... జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగింది. డ్రా పద్ధతిలో దుకాణం దక్కించుకున్న వ్యాపారులు.. 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించి లైసెన్సు పొందవలసి ఉంది.

## యర్రం రెడ్డి పల్లె సర్పంచ్ నాదెండ్ల రంగయ్యను పరామర్శించిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రం రెడ్డిపల్లి సర్పంచ్ నాదెండ్ల రంగయ్యను సోమవారం పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన నాదెండ్ల రంగయ్య మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని కార్పొరేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకొని స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని తెలిపారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా యర్రం రెడ్డి పల్లి సర్పంచ్ నాదెండ్ల రంగయ్య ఆరోగ్య పరిస్థితిపై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, దారపనేని కృష్ణ, మిరియం సుబ్బారాయుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జివి అరవింద



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మేజర్ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన జీవీ అరవింద. కనిగిరి మండలం



చల్లగిరిగిల నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా పామూరు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇక్కడ ఉన్న బ్రహ్మానందరెడ్డి సి.ఎస్ పురం బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా అరవింద ను పంచాయతీ సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి రత్నకుమార్, శ్రీకాంత్ రెడ్డి, హజరత్, తబీసీలు నారాయణ, యగటీల నవీన్, కృష్ణవేణి, సుజాత పలువురు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రైతులు జాగ్రత్తలు తీసుకోండి

### అగ్రికల్చర్, ఏవో రమేష్ రెడ్డి



సిద్ధవటం, మండలం రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): వాతావరణ శాఖ ద్వారా తెలిపిన సమాచారం మేరకు అక్టోబర్ 16 తేదీ నుండి అధిక వర్షాలు ఉన్నాయి కనుక మండల పరిధిలో ఉన్న రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం అగ్రికల్చర్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ వర్షం ఎక్కువైతే పొలాల్లో నీరు నిలబడకుండా బయటికి పంపాలని వీలైనంతవరకు ఇప్పుడు పైపాటి ఎరువులు పొలాల్లో వేసుకోకూడదని ఆయన అన్నారు వర్షం తగ్గిన తర్వాత ఎరువులు పొలాల్లో వేసుకోవాలని రైతులకు సూచించారు పంట కోతలు పూర్తి అయి ఉంటే వేరుశనగ కాయలు వర్షానికి తడవకుండా జాగ్రత్త వహించాలని ఒకవేళ పంట కోతకు సిద్ధంగా ఉంటే వర్షం తగ్గిన తర్వాత చేసుకోవాలని,పత్తి తీతలు చివరి దశలో ఉన్నాయి కాబట్టి చివరితీతను వాయిదా వేసుకోవాలని, చివరి తీత పూర్తి చేసుకుని తీసుకున్న పత్తి వర్షంలో తడవకుండా కాపాడుకోవాలని పప్పు శనగ వీలైనంతవరకు శనగను వర్షాలు తగ్గిన తర్వాత విత్తుకుంటే బాగుంటుందని రైతులకు సూచన ఇచ్చారు కంది పంట ప్రస్తుతం మొక్క నుండి పూత దశలో ఉంది కాబట్టి వర్షాలు ఎక్కువై ఎక్కడైనా పొలాల్లో వర్షం నీరు నిలబడితే పొలం గట్లను తెంచి నీటిని బయటికి పంపాలని నీరు పంపని యెడల వేరు కుళ్ళు,ఎండ తెగులు ఆశించే అవకాశం ఉంది గనుక రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అంబరాన్ని అంటిన దసరా నవరాత్రుల వేడుకలు

### తొమ్మిది రోజులపాటు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్య కులదేవత శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రుల వేడుకలు రంగ రంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు హెూమాలు యజ్ఞాలు అభిషేకాలతో నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ధూపదీప నైవేద్యాలతో కళకళలాడింది. మహిళా భక్తులతో



ఆలయం కిటకిటలాడింది. ప్రతిరోజు సాయంత్రం వినూత్నమైన ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించి భక్తులను అలరించిన ఆలయ పాలకమండలి సభ్యులు. శనివారం సాయంత్రం మేళ తాళాలతో టపాకాయల మోతలతో, భాజా భజంత్రీలతో, డిజె సౌండ్ సిస్టంతో, కేరళ నృత్యాలతో, వివిధ వేషధారణలతో అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య యువతీ యువకుల నృత్యాలతో కేరింతలతో పట్టణ పురవీధుల్లో సందడి నెలకొన్నది. టపాకాయల శబ్దాలతో ,

రంగు నీళ్లు చల్లుకుంటూ యువతి యువకులు సంబరాలు జరుపుకున్నారు.

### పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ

తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగిన దసరా నవరాత్రుల వేడుకలను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ , సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు ఎక్కడ ఇసుమంతైనా చిన్న సంఘటన కూడా జరగకుండా వారు పక్కా పకడ్బందీగా బందోబస్తు నిర్వహించడం వల్ల సాధ్యమైందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపింది. భారీ స్థాయిలో దసరా నవరాత్రుల వేడుకలు జరగడానికి సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు, ఆర్యవైశ్య గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులకు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులకు, గత పాలకమండలి సభ్యులకు దేవస్థాన చైర్మన్ ఏల్చూరి బాలకొండ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏల్చూరి బాలకొండలరావ్, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, దర్శి మస్తాన్రావు, సేగు కృష్ణయ్య, కారం శెట్టి నారాయణ, గాదంశెట్టి గురు నారాయణ, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, మంచి కంటి సుబ్బారావు, జి రామారావు, సోమిశెట్టి వేణుగోపాలరావు, దర్శి వాసు, కొండేటి సురేష్, ముప్పసాని మహేష్, ముప్పసాని రాఘవ, సోమిశెట్టి నారాయణస్వామి, ఈనాడు గోపాల్ , రాచమడుగు వేణు ,బొంతల సుధీర్, మొగుళ్లూరి మధు, సరాబు చంద్ర పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

## కొరవడిన పారిశుద్ధ్యం.. వీధుల్లో దుర్గంధం

### - క్షేత్రస్థాయిలో లోపించిన పర్యవేక్షణ..

### చోద్యం చూస్తున్న పంచాయతీ సిబ్బంది



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్):మండల కేంద్రమైన రెంటచింతలలో పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా ఉంది. వీధుల్లో ఎక్కడిక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మురుగు కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదు. కాలవ నుంచి తొలగించిన వ్యర్థాలు పక్కనే రహదారులపై వదిలేస్తున్నారు. పంచాయతీ అధికారి పర్యవేక్షణ లేకపోవడం దీనికి కారణం. రోజూ స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికి తిరిగి చెత్త సేకరించడంతో పాటు వీధుల్లోని చెత్తను కూడా ఎత్తేయాలి. స్వచ్ఛ ఆటోలు మరమ్మత్తులు గురై మూలకు చేరుకోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితి అధ్వానంగా ఉండి పందులు, దోమలు బెడద పెరుగుతోందని ప్రజలు వాపోతున్నారు. రెంటచింతల బస్టాండ్ సమీప రెండు పవిత్ర దేవాలయాల నడుమ ఉన్న రహదారి ఇరువైపులా చాలాకాలంగా చెత్తాచెదారంతో పేరుకుపోయింది. సమీప ఇళ్లలోని వారు చెత్తను రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో



వేస్తున్నారు. కొన్నాళ్లుగా సిబ్బంది దాన్ని తొలగించలేదు. పందులు, కుక్కలు ఆ చెత్త కుప్పలను ఆహారం కోసం చెల్లా చెదురు చేస్తున్నాయి. వర్షాభావంతో చెత్త కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు దుర్వాసన గాఢతకు జంకుతూ రహదారిన వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై అనేకసార్లు అధికారులు దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇక అనేక వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉంది. మురుగు కాలువలు శుభ్రం చేసేవారు లేకపోవడంతో దుర్గంధం నెలకొంది. చెత్తాచెదారంతో నిండి మురుగు నీరు రోడ్లపైకి, ఇళ్ళ ముందు పారుతోందని పలు వార్డుల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి ఆటోలు మరమ్మత్తులు గురైనా పంచాయతీ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో నివాసాల మధ్య చెత్త పేరుకుపోయి దోమలు ప్రబలుతున్నాయి.రూ. లక్షలు పోసి తడి పొడి చెత్త వేరు చేసే డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగినా అది నిరుపయోగంగానే ఉంది. ఏ వీధిలో చూసినా పోగైన చెత్త దర్శనమిస్తోంది. పారిశుద్ధ్య కార్మికులు వేకువ జామునే రోడ్లపైకి వచ్చి వీధులను ఊడుస్తున్నా.. కూడళ్ళు, వీధుల్లో రోడ్ల పక్కన చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తేయడం లేదు. మురుగు ,చెత్త నుంచి వస్తున్న దుర్గంధంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాల్వలను ఎప్పుడో ఒకసారి శుభ్రం చేస్తున్నారు. దీంతో కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు పారడం లేదు. కొన్నిచోట్ల మురుగు కాల్వల్లో మట్టి పేరుకుపోయి పిచ్చి మొక్కలు పెరిగాయి. ఇక పలు ప్రాంతాల్లో కరెంట్ స్తంభాలకు వీధిలైట్లు అమర్చకపోవడంతో ఆయా ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. దుర్గంధాన్ని భరించలేక, వీధిలైట్లు లేక అంధకారంలో గత్యంతరం లేని స్థితిలో దుర్భర పరిస్థితుల్లో మురుగుచెంతనే పలు వార్డులోని స్థానికులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అంటువ్యాధులు ప్రబలి విపత్కర పరిణామాలు చూడు తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంది.

## స్వర్గీయ మక్కిన యానాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన...

### -మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు దివంగత మక్కెన యానాదయ్య దశ దిశ కర్మ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా బాల వీరాంజనేయ స్వామితో పాటు పలువురు పార్టీ నాయకులు స్వర్గీయ మక్కిన యానాదయ్య చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి స్వర్గీయ యానాదయ్య చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాన్ని సీఎం చంద్రబాబుకు అందించిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, నియోజకవర్గం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): విజయవాడ వరద బాధితుల సహాయార్థం యర్రగొండపాలెం నియోజకవర్గం తరపున 30,85,000/- రూపాయల చెక్కును సోమవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా భారీ విరాళం అందించి వరద బాధితుల పక్షాన అండగా ఉన్నందుకు చంద్రబాబు గారు టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు గారికి విరాళాలు అందించిన వారికి అభినందించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

## పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా 50లక్షలతో.....

### నిర్మించనున్న నూతన రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం నియోజకవర్గం ( శుభోదయం న్యూస్): పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల పట్టణంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న 5 నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.పట్టణంలోని పెద్ద మసీదు వీధి, సప్తగిరి హొటల్ పక్కన, లహరి హొటల్ పక్కన, గిరిజన స్టోర్ బజారు, కొత్త మసీదు వద్ద నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాలతో ఈ పనులను ప్రారంభించినట్లు ఎరిక్షన్ బాబు తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నేత్రపర్వం.. అమ్మవారి గ్రామోత్సవం



గోపాలపురం నియోజకవర్గం, (శుభోదయం న్యూస్) : ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెంలో శ్రీకృష్ణుడి ఆలయం వద్ద నెలకొల్పి శ్రీ కనకదుర్గాదేవి విశేష పూజలు అందుకున్నారు గత మూడు సంవత్సరాలుగా కృష్ణుడి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దసరా సంబరాలు అంబరాన్ని అంటే ఎలా నిర్వహిస్తుంటారు.



ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం అమ్మవారి నెలకొల్పే దసరా తొమ్మిది రోజులు విశేష పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు అలాగే నేడు అమ్మవారిని పంగిడిగూడెం ఘనంగా ఊరేగింపు నిర్వహించారు గ్రామంలో వీధి వీధి తిరుగుతూ అమ్మవారు భక్తులను కటాక్షించారు గ్రామంలోకి వచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని హారతులు సమర్పించి ప్రసాదాలను స్వీకరించారు అలాగే అమ్మవారి ఆలయం వద్ద లడ్డు ప్రసాదమును వేలంపాట నిర్వహించగా పెరుగూడెం గ్రామానికి చెందిన యలమర్తి బాలకృష్ణ 6000 రూపాయలకు లడ్డు ప్రసాదమును వేలం పాటలో దక్కించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణను అభినందించి స్వామి వారి లడ్డూను అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు గుంటూరు శ్రీను ఈ లడ్డు దాత ద్వారకాతిరుమల స్వీట్ షాప్ రాజా అని అందజేశారని తెలియజేశారు అమ్మవారి ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జెట్టిపాలెంలో పల్లె పండుగకు శ్రీకారం



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): గత ఆగస్టులో నిర్వహించిన గ్రామసభల్లో తీసుకున్న తీర్మానాలకు అనుగుణంగా, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మండలంలోని 11 గ్రామాలకు రూ.2.30 కోట్లు విడుదలైనట్టు తెలిపారు. మల్లవరం, జెట్టిపాలెం గ్రామాల్లో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున సీసీ రోడ్లకు, డ్రైనేజీ పనులకు ఆమె భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర రెడ్డి,ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఉపాధి ఏపీవో జయచంద్ర, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ వెంకటేష్, టీడీపీ నేతలు గొట్టం శ్రీనివాసరెడ్డి, ప్రభు రాజ్, మల్లయ్య, బాలు నాయక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సిద్ధవటం, మండల రిపోర్టర్ – జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంటు కార్యదర్శి అండ్లూరి నాగమునిరెడ్డి తుఫాను ప్రభావం వల్ల నియోజకవర్గం లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో తీవ్రమైన పెను గాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లాకు తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా ప్రజలు ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ సమయంలో తీవ్రమైన పెను గాలులు వీచే అవకాశం ఉందని మరియు పిడుగులు పడే ప్రమాదం ఉందని కాబట్టి పశువులకాపరులు,రైతులు మరియు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా ముఖ్యంగా చెట్ల క్రింద మరియు విద్యుత్ స్తంభాల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటూ జాగ్రత్త వహించాలని ఆయన తెలియజేశారు పెన్నా నది తీర ప్రాంత ప్రజలు మరియు మత్స్యకారులు ఈ సమయంలో చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండి జాగ్రత్త తీసుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం తెలియచేసారని అంతే కాకుండా రాజంపేట నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు మరియు కూటమి నేతలు ఏదైనా తుఫాన్ ఆపద వస్తే బాధితులకు అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చంచయ్య నాయుడు రామ్మోహన్ నాయుడు శ్రీనివాసులు యాదవ్, అయ్యప్ప నాయుడు, నాగభూషనాయుడు, మల్లు వెంకటసుబ్బారెడ్డి, రాజశేఖర్ యాదవ్ మరికొందరు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వ లక్ష్యం

### టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర



తుగ్గలి, అక్టోబర్ 14(శుభోదయం న్యూస్): గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి, శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. సోమవారం మండలంలోని జీ ఎర్రగుడి, పగిడిరాయి, అమీనాబాద్ గ్రామాల లో రూ 30 లక్షల తో సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు సోమవారము సర్పంచులు జిట్టా వరలక్ష్మి, బోడిబండ హనుమంతు,



విజయలక్ష్మి, మాజీ శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ బీసీ చంద్రశేఖర్ యాదవ్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తిమ్మయ్య చౌదరి, గిరిగేట్ల సర్పంచ్ గౌరవ సలహాదారుడు మధుబాబు చౌదరి, కొత్తూరు శివ రాముడు లు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రహదారులే ముఖ్యము అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండలంలో ని ప్రతి గ్రామం లో సిమెంట్ రోడ్లు వేసేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ సహకారం తో వేగవంతంగా సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వ మోహన్, యు ఓ ఆర్ డి శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, రాజు నాయక్ ,గోపాల్, దేవేందర్, వీఆర్వో నయోమి, ఏపీఓ శ్యామ్ సుందరం, జూనియర్ ఇంజనీర్ ప్రదీప్, టెక్నికల్ అసిస్టెంట్ లు రామకృష్ణ, చంద్రశేఖర్ ,పరిదప్ప, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేశు, టిడిపి నాయకులు ఎర్ర మీసాల సుంకన్న, డీలర్ సుంకన్న, బోలా మల్లికార్జున, సత్య ప్రకాష్, బలరాముడు, రాంపురం మల్లయ్య ,ఫీల్డ్ అసిస్టెంట్లు సతీష్ చౌదరి, రాము, మహేష్ రెడ్డి, రమణారెడ్డి, కొత్తూరు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదిత సెలవులు సర్వీస్ రిజిస్టర్ నందు నమోద్ చేయాలి

### పిఆర్టియు జిల్లా కార్యదర్శి అంగడి లోకేష్



తుగ్గలి, అక్టోబర్ 14 (శుభోదయం న్యూస్): ఈ సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆ పని చేసిన రోజులకు సరిపడ సంపాదిత సెలవులు సర్వీస్ రిజిస్టర్ నందు నమోదు చేయుటకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని పిఆర్టియు జిల్లా కార్యదర్శి అంగడి లోకేష్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో పనిచేసిన ఉపాధ్యాయులకు సంబంధించి సంపాదిత సెలవులు తో పాటు వేసవిలో హై స్కూల్ నందు విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కూడా ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 2024-25 విద్యా సంవత్సరంలో అనుకోని కారణాల రీత్యా రాష్ట్రంలోనే అన్ని జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఎఫ్ ఏ 2 సిలబస్ పూర్తి కాలేదన్నారు. అలాగే ఈనెల 16,17 తేదీలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశము లు కూడా ఉన్నాయన్నారు. అందువల్ల ఎఫ్ ఏ 2 పరీక్షలను వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే పి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## తుఫాన్ హెచ్చరికల దృష్ట్యా ఎక్కడా కూడా నీరు నిల్వ లేకుండా ముందస్తు చర్యలు



బాపట్ల, టౌన్ రిపోర్టర్ – చైతన్య (శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణం తుఫాను కారణంగా బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని దిగువ ప్రాంత కాలనీలైన శారదాపూరి కాలనీ వెన్నెలకంటి నగర్ రాజీవ్ గాంధీ కాలనీ ఇందిరా నగర్ పరిసర ప్రాంతలలో మునిసిపల్ కమీషనర్ జి రఘునాథరెడ్డి పర్యటించారు తుఫాన్ హెచ్చరికల దృష్ట్యా ఎక్కడా కూడా నీరు నిల్వ లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారునీరు నిల్వలు వున్నచోట వ్యాధులు ప్రభలకుండ యాంటి లార్వా పిచికారి చేయాలన్నారు. తుఫాన్ తీవ్రమైతే పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలన్నారు కమిషనర్ వెంట ఏ ఇ లు ఉమామహేశ్వరరావు ప్రసాదరావు సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావం వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండండి : ఎస్సై చిరంజీవి



సిద్ధవటం, మండలం రిపోర్టర్ – జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): తుఫాన్ సమయంలో మండల ప్రజలు జాలరులు అప్రమత్తంగా ఉండాలని నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పెన్నా నదిలోకి ఎవరు దిగవద్దని మండల ఎస్సై చిరంజీవి తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆయన సోమవారంమాట్లాడుతూ తుఫాన్ హెచ్చరిక లు జారీ చేశారుమండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలనిముఖ్యంగా లోతట్టు పల్లె ప్రాంతాల ప్రజలు పెన్నా నదిలోకి ఎవరి దిగవద్దని నదీ పరివాహ ప్రాంతాల్లో పెన్నా నదిలో సుడిగుండాలు గుంతలు ఎక్కువ ఉన్నాయని ప్రమాదాలు తెచ్చుకోవద్దని అతిక్రమించిన ఎడల చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరికలు జారీ చేశారు ఇటీవలే సిద్ధవటం లోకాజ్వే వద్ద పెన్నా నదిలో దిగి మృత్యువాత పడ్డారని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు మండల పరిధిలోని జ్యోతి, వంతాటి పల్లె, వెలుగు పల్లి, గాండ్లపాలెం ఆకుల వీధి, ప్రజలు ఎగువ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడ్డాయి కనుక పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏదైనా సమస్య వస్తేపోలీసులకు వెంటనే సమాచారం తెలపాలని ఆయన తెలియజేశారు కొత్త వ్యక్తులు ఎవరైనా కూడా పెన్నా పరివాహ ప్రాంతాల్లో సంచరిస్తే మాకుతెలపాలని ఎస్సై చిరంజీవి తెలిపారు.

## తుఫాన్ కారణంగా దెబ్బతిన గృహాలు సమాచారం తెలియజేయండి

### డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత



సిద్ధవటం, మండలం రిపోర్టర్ – జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలో నివాసమున్న ప్రజలు తుఫాన్ కారణంగా దెబ్బతిన్న గృహాల వివరాలను సమాచారం వెంటనేతెలపాలని మండల డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత అన్నారు ఈ సందర్భంగా సోమవారం తమ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన గృహ నిర్మాణదారులు స్థానిక గ్రామ సచివాలయంలో విఆర్ఓ కు సమాచారం తెలపాలని ఆమె అన్నారు అలాగే వర్షాల కారణంగా పంట పొలాలు దెబ్బతిన్న ఎడల హార్టికల్చర్, అగ్రికల్చర్,డిపార్ట్మెంట్ కు తెలియజేయాలని తెలియజేశారు.

## ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరగాలి

### జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



చిలకలూరిపేట, శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి): అక్టోబర్ 14: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పీజిఆర్ఎస్ ) కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 76 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు.ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు



చిలకలూరిపేట, శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి), అక్టోబర్ 14: భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు తిరిగి నియమితులయ్యారు. గత ఐదేళ్లుగా ఆయన నోటరీగా ఉన్న విషయం విదితమే. వీరి పనితీరును పరిగణలోకి తీసుకుని భారత ప్రభుత్వం మరో ఐదేళ్లపాటు ఆయనని నియమించింది. వీరు 2029 అక్టోబర్ వరకు నోటరీగా వుంటారు. చిట్టిబాబు గతంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా పనిచేసారు. ప్రస్తుతం పలు బ్యాంకులకు న్యాయ సలహాదారునిగా పనిచేస్తున్నారు. వీరిని భారత ప్రభుత్వం నోటరీగా తిరిగి నియమించడం పట్ల పలువురు స్థానిక న్యాయవాధులు అభినందించారు. ఈ సందర్బంగా చిట్టిబాబు మాట్లాడుతూ పేదలకు న్యాయ సహాయం అందించటంతో పాటు నోటరీగా సేవలను అందించే అవకాశం రావడం అదృష్టం అన్నారు.

## నాబార్డు ప్రాజెక్టులపై రైతులకు అవగాహన కల్పించండి :

### జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



చిలకలూరిపేట, శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి), అక్టోబర్14: వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం నాబార్డు ద్వారా అమలు చేసే ప్రాజెక్టులపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమయంలో తప్పనిసరిగా అవగాహన కార్యక్రమం ఉండేలా చూడాలన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో నాబార్డు ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వాటర్ షెడ్ పథకాలు, గిడ్డంగుల నిర్మాణాలు, ఎఫ్పీవోల నిర్వహణ గ్రాంట్లు, విలేజ్ మార్ట్ ల నిర్మాణాలు, మారుమూల గ్రామాల్లో మైక్రో ఏటీఎంల ఏర్పాటు, గిరిజన ప్రాంతాల్లో పండ్ల తోటల నిర్వహణ వంటి విషయాల్లో నాబార్డు సహకారం అవసరం ఉందన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులకు సైతం నాబార్డు రుణాలు అందించే విషయంలో సానుకూల నిర్ణయం కోసం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. నాబార్డు అధికారులు అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పని చేయడం ద్వారా ఎక్కువ సంఖ్యలో రైతాంగానికి, మహిళలకు గ్రాంట్లు, సబ్సిడీ రుణాల వంటి ఆర్థిక ప్రయోజనాలు అందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం శరత్ బాబు, డీఆర్డీఎ పీడీ బాలు నాయక్, ఎల్డీఎం రాంప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీ రావు, వ్యవసాయ అధికారి మురళి, ఉద్యాన అధికారి రమణా రెడ్డి, పశుసంవర్థక శాఖ అధికారి కాంతారావు, సూక్ష్మ నీటిపారుదల అధికారి ఆంజనేయులు, మత్స్య అధికారి సంజీవ రావు, సహకార అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
## జిఎంసిలో కంట్రోల్ రూమ్ 0863-2345105 (24 గంటలు)




ఏపి స్టేట్ బ్యూరో - కోటేశ్వరావు, (శుభోదయం న్యూస్): వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు భారీ వర్షాల ప్రభావంతో గుంటూరు నగరంలో ప్రజలు తమ ప్రాంతాల్లో సమస్యలను తెలియచేయడానికి, ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర స్పందన కోసం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో 0863-2345105 కంట్రోల్ రూమ్ (24 గంటలు) ఏర్పాటు చేశామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్టీసీ ప్రయాణం సురక్షితం
## నూతన బస్సులను ప్రారంభించిన మంత్రి ఫరూక్



ఏపీ స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు, (శుభోదయం న్యూస్): ఆర్టీసి బస్సు ప్రయాణం సురక్షితమని, ప్రయాణికులు ఆర్ టీ సి బస్సు ల్లో ప్రయాణం చేయాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో నూతన బస్సులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆర్టీసీ అధికారులు ప్రారంభించడం



జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలకు నూతనంగా ఏర్పాటు చేసిన బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జనాభా పెరగడం అదేవిధంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నూతన బస్సులను కేటాయించడం అందులో భాగంగా ఈరోజు 3 బస్సులను ఒక బస్సు ను శ్రీశైలం కు, రెండు బస్సులను హైదరాబాదుకు కేటాయిస్తూ వాటిని ప్రారంభించడం జరిగిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీలైనంత వరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలని కోరారు. అలాగే త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తున్నారని, ఇచ్చిన హామీని టీడీపీ ప్రభుత్వం అమలు చేయబోతోందన్నారు, ప్రజలు కోరిక మేరకే నూతన బస్సులను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించడం జరిగిందని ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుండే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిడిఓ రజియా సుల్తాన, డాక్టర్ బాబాన్, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాభి మరియు ఆర్టీసీ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయుల వివాహ మహోత్సవమునకు
## హాజరైన జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు



ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు, (శుభోదయం న్యూస్): ఉమ్మడి కృష్ణాజిల్లా విజయవాడ నందు ఆత్మీయుల వివాహ మహోత్సవమునకు హాజరైన ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు,జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు ని పశ్చిమ నియోజకవర్గం రాధా రంగా మిత్రమండలి నాయకులు, రంగా అభిమానులు,కుల మతాలకు అతీతంగా మర్యాదపూర్వకంగా కలిసి ధర్మారావుని దృశ్యాలువాతో ఘనంగా సత్కరించి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నకు రాధా రంగా మిత్రమండలి నూతన కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. ధర్మారావు ని కలిసిన వారిలో. అత్తూలూరి పెద్దబాబు, మైలవరపు దుర్గారావు, పారా కుమార్, పండలనేని కన్నా, భోగిరెడ్డి రామకృష్ణారావు, కర్రీ గౌరీ, షేక్ సుభాని, మల్లాడి రాజేష్, అశోక్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, సాంబ, రామకృష్ణ, దామోదర రావు, శ్రీనివాసరావు, విజయ్ కుమార్, తదితరులు కలిసినారు.

## గ్రామాల అభివృద్ధి, పంచాయతీలకు పూర్వ వైభవం తెచ్చేందుకే
## పల్లె పండుగ : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు, (శుభోదయం న్యూస్): గత ఐదేళ్ల వైకాపా పాలనలో నిర్వీర్యమైన పంచాయితీ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపేందుకు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ రూరల్ మండలంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాము కూటమినేతలకు గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలికారు.పల్లె పండుగలో పాల్గొన్న గ్రామస్తులతో ఎమ్మెల్యే రాము ఆప్యాయంగా మాట్లాడుతూ.... సమస్యలు



అడిగి తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా రూ.10 లక్షలతో గుంటాకోడూరు....రూ.40 లక్షల నిధులతో మోటూరు....రూ.29.75 లక్షల నిధులతో వలివర్తిపాడు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత సర్వ నాశనమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం కష్టపడుతున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజల త్రాగునీటి సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. పల్లె పండుగ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవుతూ అభివృద్ధి పనుల్లో పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. పల్లె పండగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ దావులూరు సురేంద్రబాబు,గుడివాడ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, ముల్లపూడి రమేష్ చౌదరి,, ఎం పి పి గద్దె పుష్పవతి ,ఎం పి డి ఓ విష్ణు ప్రసాద్, డి ఎల్ పి ఓ సునీత,అంగడాల సురేష్, వీర్రాజు, అంగడాల శ్రీను, సర్పంచ్ అంగడాల భారతి,యర్రపతికృష్ణ ప్రసాద్ నారెడ్డి సుబ్రహ్మణ్యం,కోటే శేఖర్ ,బండి రాజు, ముప్వ సంజయ్ వలివర్తి పాడు గ్రామ టిడిపి నాయకులు రేమల్లి రజనీకాంత్, డొక్కుమాల శ్రీకాంత్, పంచకర్ల తాతాజీ, దొండపాటి మహేష్, డొక్కుమాలా ఆనంద్, తోకల క్రాంతి, మోటూరు గ్రామ టిడిపి నాయకులుచీకటి శేషగిరిరావు,గంట బాలాజీ, గొర్రె రంగ,శలంకాయల జనార్దన్ రావు,సాయి, పసర్లపూడి లక్ష్మి, పెద్ద సంఖ్యలో గ్రామాల ప్రజలు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.




## వ్యక్తి అదృశ్యం

కామారెడ్డి, జిల్లా ప్రతినిధి - పోచయ్య, (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి మండలం పెద్దరెడ్డి గ్రామానికి చెందిన మాచబోయిన సాయిలు కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అతని వయస్సు 42 సంవత్సరాలు ప్రతిరోజు లాగే సోమవారం నాడు ఉదయం పొలానికి వెళ్తున్నా అని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళినాడు. ఎం తసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో మాచబోయిన సాయిలు కుటుంబ సభ్యులు సాయిలు కోసం పొలం మరియు చుట్టుపక్కల వెతకగా ఎక్కడ అతని ఆచూకీ లభించలేదు. దీంతో సాయిలు కూతురైన మౌనిక ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు.

## కార్పొరేషన్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఆసిఫ్ పాషా ఎన్నిక



రామగుండం, మండలం రిపోర్టర్ - తిరుపతి (శుభోదయం న్యూస్) : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ముస్లిం మైనారిటీ వర్గాలకు అందుబాటులో ఉండి చేయూత అందించాలని శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆసిఫ్ పాషా కు కార్పొరేషన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైనట్లు నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్ పాషాను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మైనార్టీ కుటుంబాలకు అందే విధంగా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల వివాహానికి నిశ్చయ తాంబూలం
### ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నాలుగు దివ్యాంగ జంటలకు వివాహం



ఒంగోలు, (శుభోదయం న్యూస్): సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు ట్రస్టులో ఆశ్రమం పొందుతున్న నలుగురు దివ్యాంగుల జంటలకు ఈరోజు నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు రాజేశ్వరి దంపతులు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు



మండవ మురళీకృష్ణ సతీమణి సవిత. కొమ్మి రమణయ్య రాజేశ్వరి దంపతులు. మండవ లావణ్య తమ్మిశెట్టి రమాదేవి పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. నిరుపేదలైన ఈ జంటలకు అన్ని తామై పెళ్ళికి ముందు జరగవలసిన అన్ని కార్యక్రమాలు మిగతా వారి లాగానే ఏర్పాటు చేస్తామని ఈనెల 18వ తారీఖున వీరి పెళ్లి ఘనంగా నిర్వహిస్తామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష షహనాజ్ దంపతుల ఆధ్వర్యంలో జరిగింది.

## జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య



కామారెడ్డి, జిల్లా ప్రతినిధి - పోచయ్య, (శుభోదయం న్యూస్ ): లింగంపేట్ మండలం మోతే గ్రామానికి చెందిన గాదం సాయిలు కు ఒక కొడుకు ప్రణీత్ వయస్సు 20 సంలు, కూతురు వైష్ణవి 13 సం, లు కలరు. అయితే సాయిలు హైదరాబాద్ వెళ్లి కూలీ పని చేసుకుంటూ అక్కడే ఉంటున్నాడు. దసరా పండుగ కోసం సాయిలు ఇంటికి వచ్చినాడు. సాయిలు కొడుకు అయిన ప్రణీత్ కు తన చిన్నతనంలో కడుపులో కణతి రాగా ఆపరేషన్ చేయించినారు. అపెండెక్స్ ఆపరేషన్ కూడా అయినది.తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేవాడు. ఆసుపత్రిలో కూడా చూపించినారు. అయినా తగ్గలేదు. అయితే ఆదివారం రాత్రి అందాల 9:30 గంటల సమయంలో కుటుంబసభ్యులు భోజనం చేసిన తర్వాత మృతుడు కుటుంబ సభ్యులైన సాయిలు, తల్లి అనురాధ చెల్లెలు వైష్ణవి భోజనం చేసిన తర్వాత సాయిలు అనురాధ వైష్ణవి ఒకే రూములో పడుకోగా మృతుడు లోపలి రూములో పడుకున్నాడు. సోమవారం ఉదయం 6 గంటలకు మృతుని తల్లి అనురాధ లేచి లోపలికి వెళ్లి చూడగా మృతుడు ప్రణీత్ ఎరుపు పసుపు రంగు చీరతో ఉరి వేసుకొని వేలాడుతుండగా కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు. తన కొడుకు మరణం లో ఎటువంటి అనుమానం లేదని తెలిపినారు.ఎస్ఐ అరుణ్ విచారణ చేపట్టి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ అరుణ్ తెలియజేసారు.

### సామూహిక అత్యాచార బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
### బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ




శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : దసరా పండగ రోజు అత్యాచారానికి గురైన బాధితులు అత్తా కోడళ్ళ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని హిందూపురం ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ ను బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ కోరినట్లు తెలిపారు. సోమవారం బహుజన చైతన్య వేదిక బృందం





హిందూపురం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి మనోధైర్యం కల్పించేందుకు వెళ్లడం జరిగింది. అయితే పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధితులను కలవడానికి వీలులేదని స్థానిక పోలీస్ అధికారులు తెలపడంతో ఆసుపత్రి సూపర్డెంట్ తో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అత్యంత తొందరగా బాధితులకు ఆర్థిక సహాయము అందించి మానసిక వైద్య సేవలు అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం చిలమత్తూరు మండలం లో అత్యాచారం సంఘటన జరిగిన ప్రాంతాన్ని బహుజన చైతన్య వేదిక బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మాట్లాడుతూ పేదరికంతో ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలకు పరిశ్రమల యజమానులు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రూరల్ ప్రాంతాలలో షెడ్లు వేసుకున్న చిన్న పరిశ్రమల ప్రాంతాలను పోలీస్ అధికారులు గుర్తించి అక్కడ భద్రత ఏర్పాటు చేయాల్సిన ఉంటుందని యాజమాన్యాలను ఆదేశించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. అయితే బాధితుల కు పరిశ్రమ యాజమాన్యం సరైన ఆర్థిక సహాయం అందించి బాధితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక బృందం బీచ్ గాని పల్లి రామాంజనప్ప,బాబు ప్రసాద్, పెనుగొండ రవికుమార్, చల్లపల్లి ఈశ్వర్, బ్రాహ్మణపల్లి లక్ష్మీనారాయణ,ఆంద్రూస్, పైడేటి రాందాస్, రాంపురం రామాంజనేయులు, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో
## అధికారులు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్



టంగుటూరు, మండలం రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్): భారీ వర్షాలు నేపథ్యంలో సంబంధిత జిల్లా మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమిమ్ అన్సరియా ఆదేశాలు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటించినట్లు తెలిపారు. రాబోవు నాలుగు రోజులు భారీ వర్షాల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గర్భిణీలు బాలింతల పట్ల సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా చిన్నారులు వృద్ధులు వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాయమన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారికి పునరావాస సేవలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలియజేశారని తెలిపారు. అదేవిధంగా రేషన్ సరఫరా విషయంలో సంబంధిత పౌర సరఫరా శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్యకార్లు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా సంబంధిత మధ్య శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇదిలా ఉండగా భారీ వర్షాల వలన పంటలు నీటమునకుండా చూడాలని ఈ విషయంలో రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ రోడ్లు భవనాలు విద్యుత్ రెవెన్యూ పోలీస్ నీటిపారుదల వైద్య గ్రామీణ నీటి సరఫరా శాఖలు వారి సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికుల సెలవులను రద్దు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు దయల?

## మానవత్వం చాటుకున్న ఎల్లారెడ్డి కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు



కామారెడ్డి, జిల్లా ప్రతినిధి - పోచయ్య, (శుభోదయం న్యూస్): ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల గ్రామానికి చెందిన ఓట్లం గంగారాం అనే రైతు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆదివారం ఓట్లం గంగారం మృతి చెందాడు. కుటుంబం ఆర్థిక పరిస్థితి మరింత భారం కావడంతో కనీసం మృతదేహాన్ని తమ స్వగ్రామానికి తీసుకురాలేని పరిస్థితి, ఆర్థిక పరిస్థితి భారంగా మారడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తమ సొంత ఖర్చుతో అంబులెన్సు మాట్లాడి ఓట్లం గంగారం మృతదేహాన్ని సోమవారం తమ స్వగ్రామమైన వెల్లుట్లకు తీసుకురావడం జరిగిందని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఒక కొడుకు, ఒక కూతురు ఉంది. తమ తండ్రి మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా తెప్పించి తమకు సహకరించిన కురుమ సాయిబాబాకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు రుణపడి ఉంటామని అన్నారు.